క్లుప్తంగా

18 నుంచి చిల్డ్రన్ ఫిలిం ఫెస్టివల్

మాకవరపాలెం: బాలల దినోత్సవంలో భాగంగా చిల్డ్రన్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో పి.ఎస్.ఎన్.మూర్తి మంగళవారం తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక శ్రీకన్య థియేటర్‌లో ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు నిత్యం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు బాలల చిత్రాన్ని ప్రదర్శిస్తారన్నారు. పూర్తి వివరాలకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలల హెచ్ఎంలను సంప్రదించాలని సూచించారు.

బోరు పనులు ప్రారంభం

మాడుగుల రూరల్: కె.జె.పురం శివాలయం వద్ద భక్తులకు నీటి సౌకర్యాన్ని కల్పించేందుకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చేతి బోరు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ పనులను సోమవారం రాత్రి ప్రారంభించారు. బోరు మంజూరు చేసిన డిప్యూటీ సీఎంకు సర్పంచ్ జామి రమణబాబు, గౌరీ భజన సేవా సంఘం సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

రక్తహీనత బాధిత విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ


మాట్లాడుతున్న వైద్యాధికారి శైలజ

కె.కోటపాడు: పాఠశాలల్లో రక్తహీనత బాధిత విద్యార్థులను గుర్తించి వారికి మంచి వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వైద్యాధికారులు నిర్మల, శైలజ తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో హెల్త్ అంబాసిడర్లు, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించారు. రక్తహీనత విద్యార్థుల్లో మైల్డ్, మోడరేట్, సివియర్‌గా గుర్తించి వారికి మాత్రలను అందించే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది చేపట్టనున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. దీనిపై పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించే అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు ఎంఈవోలు సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్ సూచించారు. ఈవోపీ ఆర్డీ ప్రసాద్ పాల్గొన్నారు.

220 దూడలకు బ్రూసెల్లో వ్యాధి నిరోధక టీకాలు

మాడుగుల: చీడికాడ, మాడుగుల మండలాల్లో ఇంతవరకు 220 దూడలకు బ్రూసెల్లో వ్యాధి నిరోధక టీకాలు వేశామని ఏరియా పశువైద్యాధికారి వి. చిట్టినాయుడు తెలిపారు. ఈ నెలాఖరు వరకు ఈ టీకాలను ఆర్బీకే పరిధిలో వేస్తామన్నారు. నాలుగు నుంచి ఎనిమిది నెలల లోపు ఆవు, గేదె జాతి పెయ్యిలకు తప్పకుండా ఈ టీకాలు వేయించుకోవాని సూచించారు.

విద్యార్థి దశలో చట్టాలపై అవగాహన


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్

నర్సీపట్నం: విద్యార్థి దశలో చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చన్నారు. ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రమాదాల నియంత్రణపై ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ


స్థానిక డిపో మేనేజర్ సుజాతతో డ్రైవర్లు, ఆర్టీసీ సిబ్బంది

అనకాపల్లిటౌన్: స్థానిక ప్రజారవాణాశాఖ(ఆర్టీసీ) ఆధ్వర్యంలో అనకాపల్లి, నర్సీపట్నం డిపోలకు చెందిన 35 మంది డ్రైవర్లకు ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను డిపో మేనేజర్ సుజాత వివరించారు. మంగళవారం జరిగిన శిక్షణా కార్యక్రమంలో డ్రైవర్లందరినీ ఒక ప్రత్యేక బస్సులో తీసుకెళ్లి ఒక్కొక్కరితో డ్రైవింగ్ చేయించి, వారి పనితీరును పరిశీలించారు. పలు సలహాలు, సూచనలు అందించారు. మెకానికల్ ఫోర్‌మెన్ అశ్విని, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
7997958337, 7075709854, 7997958336
సాక్షి


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్, ఏఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా


రావికమతం: టి.అర్జాపురం పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


దేవరాపల్లి: ఎ.కొత్తపల్లి హైస్కూల్‌లో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులతో హెచ్ఎం స్వర్ణలత


కె.కోటపాడు: కింతాడ కేజీబీవీలో విద్యార్థినులతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ చిన్నమ్ములు

బాలల చేతిలో భవిత

- వాడవాడలా ఘనంగా బాలల దినోత్సవం
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

నర్సీపట్నం: విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. స్టార్ ఫౌండేషన్ సొసైటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో పూర్వ విద్యార్థి అసోసియేషన్ గౌరవ సభ్యుడు, ఎమ్మెల్యే గణేష్, ఏఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఏటా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. జనరల్ నాలెడ్జ్‌పై 400 మంది విద్యార్థులకు పోటీలు నిర్వహించామన్నారు. ఏఎస్పీ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి స్టార్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యం నిర్దేశించుకుని కష్టపడి చదవాలన్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు, ఆర్సీఎం స్కూల్ పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చోడవరం రూరల్: పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో అనుసాగర్ ఫిట్‌నెస్ అండ్ డ్యాన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కలిగించే జుంబా నృత్యం ప్రదర్శించారు. వారితో జుంబా డ్యాన్స్‌లో శిక్షణ నందించారు. అంతకు ముందు హెచ్ఎం వి.రామిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయిని సంధ్యారాణిలకు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ దేవరపల్లి కుమారి రూ.45 వేలు విలువ చేసే ఆడియో సిస్టమ్ బహూకరించారు. తెలుగు ఉపాధ్యాయుడు గోవింద్ లైబ్రరీ వారోత్సవాల సందర్భంగా రూ.5 వేల విలువైన పోడియమ్‌ను అందజేశారు. గవరవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో వివిధ పోటీల్లో విజేతలకు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి మనేజర్ ప్రవీణ్ బహుమతులు ప్రదానం చేశారు.


విద్యార్థినులకు జుంబా డ్యాన్సు లో శిక్షణ

దేవరాపల్లి: ఎ. కొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వై. స్వర్ణలత ఆధ్వర్యంలో నెహ్రూ, గాంధీజీ, సరోజిని నాయుడు, కల్పన చావ్లా, తదితర దేశ నాయకుల వేషధారణల్లో విద్యార్థులు విశేషంగా ఆకట్టుకున్నారు. దేవరాపల్లి శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఓ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాశీపురం హైస్కూల్‌లో హెచ్ఎం బి.పి.టి. సుందరి ఆధ్వర్యంలో విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

కె.కోటపాడు: కింతాడ కేజీబీవీలో ప్రిన్సిపాల్ బి.చిన్నమ్ములు ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థినులు, ఉపాధ్యాయినులు నివాళులర్పించారు. ఇక్కడ చదువుల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థినులకు మెడల్స్ ప్రదానం చేశారు. చౌడువాడ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను హెచ్ఎం ఈర్లి అప్పారావు ప్రారంభించారు. ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్ పాల్గొన్నారు.


బుచ్చెయ్యపేట: వడ్డాది మెయిన్ స్కూల్‌లో వివిధ వేషధారణలో విద్యార్థులు

రావికమతం: మండలంలోని టి.అర్జాపురం, కొత్తకోట హైస్కూళ్లలో బాలల దినోత్సవం నిర్వహించారు. వాసవి క్లబ్ నిర్వాహకులు రమేష్, దిలీప్ ఆరో తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. రావికమతం, కొత్తకోట శాఖా గ్రంథాలయాలలో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. కొత్తకోట సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, రావికమతం ఉప సర్పంచ్ గెంజి మోదినాయుడు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: వడ్డాది మెయిన్ పాఠశాలలో విద్యార్థులు తెలుగుతల్లి వేషధారణలో పాల్గొని ఆకర్షించారు. ఆటలు, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. దేశభక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. హెచ్ఎం టీవీ శేషగిరిరావు ఆధ్వర్యంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేసి దీవెనలు అందుకున్నారు.

చీడికాడ: స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను ఎంఈవోలు జొంజుబాబు, రమణ మంగళవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం పిల్లలతో మ్యూజికల్ ఛైర్ ఆడించారు.


రోలుగుంట పాఠశాలలో వీక్షకులను ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

లైబ్రేరియన్ జోగిశ్వరితోపాటు ఉపాధ్యాయులు గణపతి, ప్రసాద్ పాల్గొన్నారు.

నాతవరం: స్థానిక గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటానికి జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, సర్పంచ్ గోలగాని రాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక హైస్కూల్ తోపాటు మండల వ్యాప్తంగా పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రంథపాలకుడు ఆర్. కన్నబాబు పాల్గొన్నారు.

రోలుగుంట: స్థానిక గ్రంథాలయంలో ఎంఈవో జానుప్రసాద్, కొవ్వూరులో సర్పంచ్ కాంతమ్మ, ఇక్కడ వెంకటేశ్వర యవజన సంఘంలో నిర్వాహకుడు యర్రంశెట్టి రాజారావు, శరభవరం పాఠశాలలో హెచ్ఎం ప్రసాద్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. రోలుగుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో విదార్థుల నృత్యాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి.

గొలుగొండ: గ్రంథాలయాలతో విద్యార్థులకు ఎంతో విజ్ఞానం పెరుగుతుందని ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రంథపాలకుడు రాజుబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం కె.రాము నెహ్రూ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు.

మాడుగుల/మాడుగుల రూరల్: పట్టణంలో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. సర్పంచ్ ఎడ్ల కళావతి, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, వార్డు మెంబరు జవ్వాది వరహాలు పాల్గొన్నారు. మాడుగుల గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఎంపీటీసీలు పాలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు పాల్గొన్నారు. కె.జె.పురం శాఖా గ్రంథాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి సర్పంచ్ జామి రమణబాబు నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


మాకవరపాలెం: తూటిపాలలో నెహ్రూ చిత్రాన్ని వీక్షిస్తున్న విద్యార్థులు


నాతవరం: నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స


మాడుగులలో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కార్తీకమాస పూజలు ప్రారంభం


కొత్తకోటలో గజవాహనంపై అయ్యప్ప స్వామివారిని ఊరేగిస్తున్న స్వాములు

మాకవరపాలెం: మండలంలోని శైవ క్షేత్రాల్లో కార్తీక మాస పూజలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు స్థానిక పెద్దమిల్లు జంక్షన్‌లోని వామలింగేశ్వర స్వామి, గిడుతూరులోని గంగాధరేశ్వరస్వామి, పి.పి.అగ్రహారంలోని అమృతేశ్వరస్వామి ఆలయాల్లో మంగళవారం తెల్లవారుజామున భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకాశ దీప ప్రజ్వలనతో ఆలయాల్లో కార్తీక పూజలు ప్రారంభించారు.

బోటు షికారుకు అనుమతించొద్దు

చీడికాడ: కార్తీక మాసం సందర్భంగా కోనాం జలాశయానికి వచ్చే పర్యాటకులను నాటు పడవల ద్వారా షికారుకు అనుమతించొద్దని కె.కోటపాడు సీఐ ఎస్.తాతారావు ఆదేశించారు. మంగళవారం ఆయన కోనాం జలాశయాన్ని సందర్శించారు. అక్కడ మత్స్యకారులతో మాట్లాడారు. ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా ఉండాలంటే పర్యాటకులను జలాశయంలోకి అనుమతించొద్దని సూచించారు. ఎస్సై రామారావు పాల్గొన్నారు.

చోడవరం: అతి ప్రాచీనమైన చోడవరం స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయం భక్తులతో రద్దీగా మారింది. ఆకాశ దీపోత్సవంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. ముద్దుర్తి సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించారు. దేవదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి.వి. సత్యనారాయణమూర్తి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పప్పల జయదేవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఆలయ చైర్మన్ గూనూరు సత్తిబాబు, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ పాల్గొన్నారు.


చోడవరం శివాలయంలో ఆకాశ దీపోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

రావికమతం: కొత్తకోటలో అయ్యప్పమాలధారణ భక్తులు అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని గజ వాహనంపై ఊరేగించారు. మహిళలు హారతులిచ్చి పూజలు చేశారు. గురుస్వాములు నర్సింగరావు, సంతోష్ పాల్గొన్నారు.

ఉపాధిలో అవకతవకలకు పాల్పడితే చర్యలు

అడిషనల్ పీడీ రోజారాణి

రావికమతం: ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకోవడంతోపాటు జాబ్ కార్డుదారులందరికీ పనులు కల్పించాలని అడిషనల్ పీడీ రోజారాణి తెలిపారు. ఎంపీపీ పైల రాజు అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోషల్ ఆడిట్ బహిరంగ సభ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారం రోజులుగా తనిఖీలు చేసిన గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పనులు, అవకతవకలు గురించి డీఆర్పీలు, ఎస్ఆర్పీలు వివరించారు. పలు గ్రామాల్లో పనులు చేపట్టిన చోట బోర్డులు ఏర్పాటు చేయలేదని, గ్రామాల్లో నెలకోకసారి చేపట్టిన పనులను సమీక్షించేందుకు నిర్వహించిన రోజ్‌గార్ దివాస్‌కు మండల స్థాయి అధికార్లు హాజరు కాలేదని, రెండంతస్తులు ఉన్న పక్కా గృహాలకు నిబంధనలకు విరుద్ధంగా ఉపాధి హామీ పథకం నిదులు చెల్లించారని పలువురు రిసోర్స్ పర్సన్లు సభ దృష్టికి తెచ్చారు. ఇటువంటివి పునరావృతమైతే చర్యలు తప్పవని పీడీ రోజారాణి హెచ్చరించారు. ఒమ్మవరంలో నిబంధనలకు విరుద్ధంగా చేసిన పని గురించి వివరించారు. ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్నబాబు, ఏపీవో కాశీఅప్పారావు, డీఆర్పీ రమణ పాల్గొన్నారు.


సభలో సమస్య వివరిస్తున్న ఒమ్మవరం సర్పంచ్ సంజీబు

పనుల్లో నాణ్యతకు తిలోదకాలిస్తే చర్యలు

ఉపాధి హామీ పథకం క్వాలిటీ కంట్రోల్ అధికారి ఈశ్వరబ్బాయి

నాతవరం: నిబంధనల ప్రకారమే ఉపాధి పనులు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామని ఉపాధి హామీ పథకం క్వాలిటీ కంట్రోల్ అధికారి పి. ఈశ్వరబ్బాయి తెలిపారు. నాతవరం, డి.యర్రవరం, ములగపూడి గ్రామాల్లో ఉపాధి పనులను ఆమె మంగళవారం పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉపాధి పనులపై కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. నిబంధనలు ఉల్లఘించి చేపట్టే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిలుపుదల చేస్తామన్నారు. గతేడాది నిబంధనలు పాటించని 150 పనులను నిలుపుదల చేశామన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు విధిగా పాటించాలన్నారు. ఉపాధి ఏపీవో చిన్నారావు, టెక్నికల్ అసిస్టెంటు దేముడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా అధికారి ఈశ్వరబ్బాయి

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి

దేవరాపల్లి: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ చూపాలని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజేశ్వరి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అనంతరం శాఖల వారీగా మండల స్థాయి అధికారులు సంక్షేమ, అభివృద్ధిని వివరించారు. ఎలక్ట్రికల్ ఏఈ కె. శంకరరావు మాట్లాడుతూ తారువలో రూ.3.5 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. దేవరాపల్లి వయా కాశీపురం, పెదనందిపల్లి మీదుగా, దేవరాపల్లి వయా తెనుగుపూడి, తిమిరాం మీదుగా చోడవరం వరకు, దేవరాపల్లి నుంచి ఎస్.కోటకు ఆర్టీసీ బస్సులను నడపాలని ఎంపీపీ, జెడ్పీటీసీ కర్రి సత్యం కోరారు. ప్రధాన రహదారుల్లో ఇరువైపులా తుప్పలు, డొంకలు తొలగించాలని బోయిలకింతాడ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు ఆర్అండ్‌బీ అధికారులను కోరారు. అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, వేదికపై జెడ్పీటీసీ సత్యం

పశువుల్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తం

నర్సీపట్నం: పశువుల్లో వచ్చే వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని నర్సీపట్నం పశువైద్యశాల సహాయ సంచాలకుడు డా.డబ్ల్యూ. రాంబాబు సూచించారు. పశు విజ్ఞాన బడిలో భాగంగా మంగళవారం బలిఘట్టంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. 22 పశువులకు ఏడీఏ వైద్య సేవలు అందించారు. నర్సీపట్నం నియోజకవర్గ స్థాయి లేబొరేటరీ సిబ్బంది రక్త, పేడ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు ఆధారం పశువులకు మందులు పంపిణీ చేశారు. 75 శాతం సబ్సిడీపై కాకిజొన్న, అలసంద, గడ్డి విత్తనాల ఇస్తున్నామన్నారు. రూ.500లకే లింగనిర్ధారిత వీర్యం, డాక్టరు వైఎస్ఆర్ సంచార పశు ఆరోగ్య సేవల గురించి పాడి రైతులకు వివరించారు. అజోల్లా పెంపకం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. గోపాల మిత్ర రాము, గంగాధర్, లోవరాజు, పశు వైద్య సహాయ సిబ్బంది పాల్గొన్నారు.


రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఏడిఎ రాంబాబు

అందుకే మళ్లీ జగనే సీఎం కావాలి

- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్
- ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే...కార్యక్రమంపై విస్తృత ప్రచారం

రావికమతం: ప్రజా పాలన ఎలా ఉండాలో పేదలను అభివృద్ధిలోకి ఎలా తీసుకురావాలో ఆచరణలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారని, అందుకే మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం, పల్లెనిద్ర మంగళవారం మేడివాడలో నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ధర్మశ్రీ ఆవిష్కరించారు. అనంతరం కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులతో కలిసి పలు గృహాలను సందర్శించా రు. మళ్లీ జగనే ఎందుకు సీఎం కావాలో వివరించారు. జనంతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ పైల రాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు ముక్కా మహలక్ష్మినాయు డు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి ఆదిమూర్తి, మాజీ జెడ్పీటీసీ ఆశరి వాసుగోవిందరావు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

నర్సీపట్నం: వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే, అన్ని వర్గాల వారికి మేలు కలుగుతుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. మంగళవారం పెదబొడ్డేపల్లి 15వ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రగతి, సంక్షేమ డిజిటల్ బోర్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో సచివాలయం పరిధిలో సంక్షేమం, అభివృద్ధికి రూ.14.35 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. 2014 ఎన్నికల్లో హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన చంద్రబాబును నమ్మవద్దన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, కమిషనర్ పూడి రవిబాబు, వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: రాజాంలో పార్టీ జెండాను జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ మోసాలను, జగనన్న చేసిన మేలును వివరించారు. వైస్ ఎంపీపీ దొండా నారాయణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి జోగా కొండబాబు, సర్పంచ్‌లు మరిసా నాని, పడాల నాభూషణం పాల్గొన్నారు.

దేవరాపల్లి: గిరిశింగిలో సంక్షేమ లబ్ధి, చేసిన అభివృద్ధి వివరాలతో కూడిన బోర్డులను ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, పార్టీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు ఆవిష్కరించారు. స్థానిక సచివాలయ పరిధిలో నాలుగున్నరేళ్లలో రూ.20.20 కోట్ల సంక్షేమ లబ్ధి, రూ.8 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి సహపంక్తి భోజనాలు చేసి రాత్రికి అక్కడ నిద్రపోయారు. జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ, మండల యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, వైస్ ఎంపీపీ ఉగ్రాకుల గంగాభవానీ, సర్పంచ్ గూడెపు రాము, ఎంపీటీసీ కోలా గోపి పాల్గొన్నారు.


మేడివాడలో జెండా ఆవిష్కరిస్తున్న విప్ ధర్మశ్రీ

మాకవరపాలెం: జి.కోడూరు పాల కేంద్రం ఆవరణలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణతోపాటు ఇన్‌చార్జి ఎంపీడీవో సీతామహాలక్ష్మి నాలుగున్నరేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేశారు. వీటికి సంబంధించి ఫ్లెక్సీ ఆవిష్కరించారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను పాల్గొన్నారు.

గొలుగొండ: పప్పుశెట్టిపాలెంలో ఇంటింటికీ వెళ్లి సీఎం జగన్ చేసిన మేలును, చంద్రబాబు చేసిన మోసాలను జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ వివరించారు. వైస్ ఎంపీపీ సుర్ల బాజ్జి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి, పార్టీ యూత్ మండలాధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు, సర్పంచ్‌లు అల్లు రాజుబాబు, శ్రీను, పోలిరెడ్డి రాజు, మండల సచివాలయం కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు పాణీశాంతారామ్ పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: కేజేపురం -2లో వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజరామ్ మాట్లాడారు. సచివాలయ పరిధిలో రూ.40 కోట్లు నాలుగున్నరేళ్ల సంక్షేమ, అభివృద్ధికి ఖర్చు చేశామన్నారు. ఫ్లెక్సీతో పాటు పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం నాయకులతో గ్రామంలో పల్లె నిద్ర చేశారు. సర్పంచ్ జామి రమణబాబు, ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, నాయకులు పాల్గొన్నారు.

చీడికాడ: శిరిజాం సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎంపీపీ కురచా జయమ్మ ఆవిష్కరించారు. శిరిజాం సచివాలయం పరిధిలో రూ.35 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి చేశామన్నారు. జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం, పార్టీ సీనియర్ నాయకుడు సుంకర శ్రీనివాసరావు, సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య ప్రసంగించారు. సర్పంచ్‌లు కన్నూరి సత్యవతి, వంటాకు నర్సింహామూర్తి, ఎంపీటీసీ ఈర్లె దేవి, డెయిరీ డైరెక్టర్ శీరం రెడ్డి సూర్యనారాయణ పాల్గొన్నారు.

కె.కోటపాడు: దాలివలసలో సంక్షేమ బోర్డును ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ ఆవిష్కరించి, జెండా ఎగురవేశారు. ఈవోపీఆర్డీ ప్రసాద్, సర్పంచ్ భూమిరెడ్డి దేముళ్లు, మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి రామునాయుడు, జేసీఎస్ కన్వీనర్ ఏటుకూరి రాజేష్, పార్టీ యువజన విభాగం మండలాధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, ఎంపీటీసీ చీపురపల్లి అచ్చిబాబు, శ్రీకాంత్ శ్రీను పాల్గొన్నారు.

నాతవరం: ఎం.బి.పట్నం గ్రామ సచివాలయంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి మాట్లాడారు. సంక్షేమ, అభివృద్ధి పనులు కింద 32 కోట్లు 14 లక్షల 56 వేల రూపాయలు ఖర్చు చేశామన్నారు. వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి, ఎంపీడీవో హనుమంతరావు, సర్పంచ్ కాళ్ల ఝాన్సీరాణి, ఎంపీటీసీ పల్లి భవాని రాము, గన్నవరం పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొర్లె వరహాలబాబు, పార్టీ మండలాధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, సచివాలయ మండల కన్వీనర్ అడిగర్ల నాయుడు పాల్గొన్నారు.

రోలుగుంట: రత్నంపేటలో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ మండలాధ్యక్షుడు గొర్లె వెంకటరామన్ పార్టీ జెండా ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు పోతల లక్ష్మీరమణమ్మ, మాజీ సర్పంచ్ తమటపు సత్యంనాయుడు, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా తిరిగి వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్


చీడికాడ: మాట్లాడుతున్న సీనియర్ నాయకుడు